క్లుప్తంగా

నేత్రదానంపై అవగాహన ర్యాలీ నేడు

అరసవల్లి: జాతీయ అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం 9.30 గంటలకు స్థానిక డీఎంఅండ్‌హెచ్‌వో కార్యాలయం వద్ద నేత్రదానంపై అవగాహన ర్యాలీ ప్రారంభం కానుందని జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి బి.మీనాక్షి గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొననున్న ఈ ర్యాలీ ఏడు రోడ్ల కూడలి వరకు సాగుతుందని వివరించారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

రణస్థలం: లావేరు మండలంలోని ఇజ్జాడపాలెం ప్రాథమికోన్నత పాఠశాల హెచ్ఎం గురుగుబెల్లి దామోదరరావు, పెదరావుపల్లి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు సూర స్వర్ణకుమారిని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ తన క్యాంప్ కార్యాలయంలో గురువారం సత్కరించారు. ఇటీవల రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులుగా వీరు అవార్డులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకుడు మురళీధర్‌బాబా ఉన్నారు.

సత్యసాయి మందిరంలో నవసాయి హారతి

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని న్యూకాలనీ సత్యసాయి మందిరంలో నవసాయి హారతి కార్యక్రమం గురువారం నిర్వహించారు. హారతిలో పాల్గొన్న భక్తులకు మొక్కలను బహుమతిగా అందచేశారు. మొక్కలను పాఠశాలలో గానీ, ఆలయంలో గానీ నాటడంతో పాటు సంరక్షించాలని మందిరం కన్వీనర్ భరద్వాజ్ సూచించారు. నవంబరు 23న సత్యసాయి జయంతి రోజు వరకు ఈవిధంగా మొక్కలు అందజేస్తామన్నారు. మరింతమంది భక్తులు సాయిసేవలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో చంద్రశేఖరగుప్తా, శ్రీనివాస్, రామరావు, ఉమామహేశ్వరరావు, మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పైపుల తొలగింపుపై ఫిర్యాదు

రణస్థలం: మండలంలోని దేరసాం గ్రామంలోని సర్వే నంబర్ 105-1లో జల్ జీవన్ మిషన్ ద్వారా తాగునీటి ట్యాంక్ నిర్మాణం చేపట్టనున్న స్థలంలో వేసి పైపులను అదే గ్రామానికి చెందిన పిళ్ల సన్యాసినాయుడు తీసివేసినట్లు తహసీల్దార్ సనపల కిరణ్‌కుమార్‌కు సర్పంచ్ మీసాల రామారావు గురువారం ఫిర్యాదు చేశారు. గ్రామ కంఠంలో జల్ జీవన్ మిషన్ పథకంలో భాగంగా ఇంటింటికీ తాగునీటి కుళాయిలకు రూ.60 లక్షలతో మంజూరైన తాగునీటి ట్యాంక్ నిర్మాణానికి ఆటంకం కల్పిస్తున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. అలాగే ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ, ఎంపీడీఓలకు ఫిర్యాదు చేసినట్లు సర్పంచ్ తెలిపారు. సన్యాసినాయుడుతో గ్రామ ప్రజలకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

ఉచితంగా పండ్ల మొక్కలు

రణస్థలం: మండలంలోని వెంకటరావుపేట వైఎస్సార్ కాలనీ పక్కన ఉద్యానవన పంటలైన మామిడి, జీడి, సపోటా, నిమ్మ, కమలా, జామ వంటి పండ్ల మొక్కలు ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ డిప్యూటీ మేనేజర్ ఆర్.హరిబాబు గురువారం తెలిపారు. మొక్కలు కావాల్సిన వారు డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ఏరియా మేనేజర్ పి.తవిటినాయుడు 9989284817 నంబర్‌ను సంప్రదించాలని కోరారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

క్రీడా దుస్తుల వితరణ

ఎచ్చెర్ల క్యాంపస్: సంతసీతారంపురం జెడ్పీ ఉన్నత పాఠశాల క్రీడాకారులకు పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ గాలి అప్పలగురువులు గురువారం క్రీడా దుస్తులు అందజేశారు. హెచ్ఎం బి.అనురాధ, స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు దుంప చిన్నారెడ్డి దుస్తులు పంపిణీ చేశారు. విద్యార్థులు క్రీడల్లో రాణించాలని హెచ్ఎం ఆకాంక్షించారు. స్థానిక నాయకుల సహాయంతో క్రీడాకారులను తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. ఆసక్తి ఉన్న విద్యార్థులను క్రీడల్లో పోత్సహిస్తున్నామన్నారు. వ్యాయామ ఉపా ధ్యాయులు ఎ.రాజగోపాలరావు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

పోషకాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

శ్రీకాకుళం అర్బన్: పోషకాహారం తీసుకోవడం వలన సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని శ్రీకాకుళం ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పి.సీతామహలక్ష్మి అన్నా రు. శ్రీకాకుళం నగరం ప్రాజెక్ట్ పరిధిలోని కృష్ణాపార్క్ సెక్టార్ పరిధి దూదివారి సందు, తుమ్మా వీధి, రైతు బజారు, గార వీధి, కొన్నా వీధి అంగన్ వాడీ కేంద్రాల్లో పోషణ మాసోత్సవాలు గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏఏ పదార్థాల్లో పోషకాలు ఉంటాయో వివరించారు. అనంతరం ఐసీడీఎస్ పర్యవేక్షకురాలు ఆధ్వర్యంలో పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. అంగన్‌వాడీ కార్యకర్తలు పోషకాహారంపై నినాదాలు చేసి అవగాహన కలిగించారు. కార్యక్రమంలో ఆదిలక్ష్మి, సంధ్యారాణి, నీలవేణి, ఇందిర, ప్రసూన, అరుణ పాల్గొన్నారు.

'పెద్ద విగ్రహ నిర్మాణం చేపట్టాలి'

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): నగరంలోని కృష్ణాపార్కు వద్ద పెద్ద శ్రీకృష్ణుడి విగ్రహ నిర్మాణాన్ని చేపట్టాలని యాదవ సంఘ నాయకులు గద్దిబోయిన కృష్ణ యాదవ్, కలగ గోపాల్ యాదవ్, కాళ్ల వెంకటరావులు కోరారు. కృష్ణాష్టమి సందర్భంగా కృష్ణాపార్కు వద్దనున్న కృష్ణుని విగ్రహానికి గురువారం పూజలు నిర్వహించారు. గురు రవియాదవ్, కలగ అప్పలరాజు, పులారి దుర్యోధన యాదవ్, అలపాన రామిరెడ్డి, చౌటి గోవిందరావు పాల్గొన్నారు.


రణస్థలం: కోష్టలోని రాధాగోవింద మందిరంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్


రణస్థలం: వెల్పురాయిలో శ్రీకృష్ణ భగవానుడి ప్రతిమను ఊరేగిస్తున్న భక్తులు


శ్రీకాకుళం కల్చరల్: ఇస్కాన్‌లో భరతనాట్య ప్రదర్శన


శ్రీకాకుళం కల్చరల్: వివిధ వేషధారణల్లో చిన్నారులు

అల బృందావనంలో...!

జగన్నాటక సూత్రధారి మహావిష్ణువు అవతారాల్లో ఒకటైన అవతారం శ్రీకృష్ణావతారం. లోక కల్యాణం కోసం కృష్ణుడిగా జన్మించిన నల్లనయ్య జన్మాష్టమి వేడుకలు గురువారం వైభవంగా జరిగాయి. ఇస్కాన్ ఆలయాలు సుందరంగా ముస్తాబయ్యాయి. కన్నయ్య వేషధారణల్లో చిన్నారులు ముద్దులొలికించారు. గోవర్ధర గిరిధారికి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. - సాక్షి నెట్‌వర్క్


శ్రీకాకుళం కల్చరల్: వేంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలందుకుంటున్న శ్రీకృష్ణుడు


శ్రీకాకుళం కల్చరల్: కృష్ణార్జున మందిరంలో వేషధారణ పోటీల్లో చిన్నారులు


ఉట్టి కొడుతున్న యువకులు


శ్రీకాకుళం కల్చరల్: వేంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలందుకుంటున్న శ్రీకృష్ణుడు


శ్రీకాకుళం కల్చరల్: చిన్మయ మిషన్ ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు


గార: బృందావనంలో కోలాటం ప్రదర్శిస్తున్న చిన్నారులు


శ్రీకాకుళం కల్చరల్: ఇస్కాన్‌లో శ్రీకృష్ణుడికి అభిషేకాలు నిర్వహిస్తున్న దృశ్యం


శ్రీకాకుళం కల్చరల్: పీఎన్‌కాలనీలో చిన్నారుల నృత్య ప్రదర్శన


వేషధారణల్లో విద్యార్థులు


శ్రీకాకుళం కల్చరల్: నానుబాలవీధిలో ఊయల ఉత్సవం జరుగుతున్న దృశ్యం


రణస్థలం: కోష్టలోని రాధాగోవింద మందిరంలో ఉట్టి ఉత్సవంలో పాల్గొన్న భక్తులు


శ్రీకాకుళం కల్చరల్: పాతశ్రీకాకుళంలో తిరువీధి నిర్వహిస్తున్న దృశ్యం


శ్రీకాకుళం కల్చరల్: కోలాటమాడుతున్న మహిళలు

ప్రజా సంక్షేమమే సీఎం జగన్ ధ్యేయం

- ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్
- గుర్రాలపాలెంలో సచివాలయం, ఆర్‌బీకే భవనాలు ప్రారంభం

లావేరు: ప్రజాసంక్షేమమే ధ్యేయంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన చేస్తున్నారని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. గుర్రాలపాలెం గ్రామంలో నూతనంగా నిర్మించిన సచివాలయం, రైతు భరోసా కేంద్రం భవనాలను గురువారం ప్రారంభించారు. గ్రామాల్లోనే అన్ని రకాల ప్రభుత్వ సేవలు అందాలన్న లక్ష్యంతో సచివాలయాలు, గ్రామ వలంటీర్ వ్యవస్థలను సీఎం జగన్ తీసుకువచ్చి ఇంటింటా సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందన్నారు. రైతుల కోసం ఆర్‌బీకే లు ఏర్పాటు చేసి వాటి ద్వారా విత్తనాలు, ఎరువు లు రాయితీలపై అందిస్తున్నామన్నారు. సచివాలయాలు, ఆర్‌బీకేలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కె.సురేష్‌కుమార్, పీఆర్ జేఈ అప్పన్న, మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు రొక్కం బాలకృష్ణ, జెడ్పీటీసీ సభ్యుడు మీసాల సీతన్నాయుడు, వైఎస్సార్‌సీపీ మండల కమిటీ అధ్యక్షుడు దన్నాన రాజినాయుడు, వ్యవసాయ సలహా మండలి జిల్లా సభ్యుడు గొర్లె అప్పలనాయుడు, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు షేక్‌చాన్‌బాషా, మీసాల శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ లుకలాపు శ్రీనివాసరావు, ఏపీ అర్బన్ ఫైనాన్సు కార్పొరేషన్ డైరెక్టర్ కింతలి రమేష్‌బాబు, ఎంపీటీసీ జనపాల బానోజీరావు, సర్పంచ్ శటికం వెంకటరమణ తదతరులు పాల్గొన్నారు.


గుర్రాలపాలెంలో సచివాలయం భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

లలితాదేవి విగ్రహ ప్రతిష్ట

శ్రీకాకుళం కల్చరల్: నగరంలో జెడ్పీ ఎదురుగా ఉన్న ఏపీహెచ్‌బీ కాలనీలోని కార్గిల్ పార్కు వద్ద లలితాదేవి మందిరంలో అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం గురువారం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి ధర్మాన ప్రసాదరావు మాట్లాడుతూ దైవ కార్యక్రమాలను నిర్వహించడం, దేవాలయాలను ఏర్పాటు చేయడం శుభకరమైన పనులన్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు మంత్రి ధర్మానను సత్కరించారు. కార్యక్రమంలో కళింగ వైశ్య కార్పొరేషన్ చైర్మెన్ అంధవరపు సూరిబాబు, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ ఎంవీ పద్మావతి తదితరులు పాల్గొన్నారు.


అమ్మవారికి పూలు, పండ్లు సమర్పిస్తున్న మంత్రి ధర్మాన

పేదల ఇళ్లను చంద్రబాబు లూటీ

- ఎచ్చెర్ల ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

రణస్థలం: నిరుపేదల (ఈడబ్ల్యూఎస్) గృహాలను కూడా టీడీపీ అధినేత చంద్రబాబు వదలలేదని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ ఆరోపించారు. మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం విలేకరులతో మాట్లాడారు. 8 వేల కోట్ల ఇళ్ల నిర్మాణ కాంట్రాక్ట్‌ను షాపూర్జి-పల్లోంజికి అప్పగించి తాత్కాలిక భవనాల తరహాలో ప్రజాధనం స్వాహాకు స్కెచ్ వేశాడని దుయ్యబట్టారు. చంద్రబాబు అధికారంలో ఉన్న ఐదేళ్లలో ఇలా జరిగిన లావాదేవీలు ఎన్ని ఉన్నాయో తెలుసుకోవాలంటే అరెస్టు చేసి విచారించాలన్నారు. తాత్కాలిక సచివాలయ భవనాలే కాకుండా రాష్ట్రంలో వివిధ నిర్మాణాలకు సంబంధించి 2018 డిసెంబర్ నాటికి దాదాపు రూ.8వేల కోట్లు విలువైన కాంట్రాక్టులను షాపూర్జి-పల్లోంజికి చంద్రబాబు అప్పగించారన్నారు. ఈ కేసు నుంచి తప్పించుకునేందుకు విశ్వప్రయత్నాలు చేస్తున్నారన్నారు. లోకేష్ పాదయాత్రలో సంఘ విద్రోహశక్తులు, రౌడీషీటర్లు ఉన్నారని, వారు కవ్వింపు చర్యలకు పాల్పడుతున్నారని విమర్శించారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

పారదర్శకంగా సంక్షేమ పథకాలు

- ధర్మాన రామ్‌మనోహర్ నాయుడు

గార: వైఎస్సార్‌సీపీ హయాంలో అర్హులందరికీ పారదర్శకంగా సంక్షేమ పథకాలు అందజేయడం జరుగుతోందని వైఎస్సార్‌సీపీ యువనేత ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు అన్నారు. మండలంలోని కొర్లాం సచివాలయం పరిధిలో సర్పంచ్ పీస శ్రీహరిరావు ఆధ్వర్యంలో గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం గురువారం నిర్వహించారు. జోరువానలోనూ ప్రతీ ఇంటికి వెళ్లి ప్రభుత్వం నుంచి అందజేసిన సంక్షేమ పథకాలను వివరించారు. స్థానికుల సమస్యలు తెలుసుకొని పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. అనునిత్యం మంచి చేస్తున్న ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ గొండు రఘురాం, రాష్ట్ర నాటక అకాడమీ డైరక్టర్ ముంజేటి కృష్ణమూర్తి, పీస గోపి, మార్పు పృథ్వీరాజ్, అరవల రామకృష్ణ, తెనుకోటి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.


లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందజేస్తున్న రామ్‌మనోహర్ నాయుడు

జీవామృతంతో అధిక దిగుబడులు

జి.సిగడాం: వరి సాగులో జీవామృతంతో అధిక దిగుబడులు సాధించవచ్చని నేచురల్ యూనిట్ ఇన్‌చార్జి ఎస్.సంతోషి అన్నారు. ముషినివలస యూనిట్ పరిధి జాడ గ్రామంలో బొద్దాన లక్ష్మణరావు పంట పొలంలో గురువారం జీవామృతం తయారు చేసి రైతులకు అవగాహన కల్పించారు. రైతులకు లభించే సహజ వనరులను వినియోగించి వివిధ రకాల ద్రావణాలు, కషాయాలను తయారు చేవచ్చన్నారు. ప్రకృతి వ్యవసాయంలో తక్కువ పెట్టిబడి, అధిక దిగుబడులు సాధించగలమన్నారు. బీజా అమృతం, ఘనజీవామృతం, ద్రవ జీవామృతం, నీమాస్త్రం, వావిలాకు కషాయం, తూటికాడ కషాయం, బ్రహ్మాస్త్రం, అగ్ని అస్త్రం, మరేడు పత్రం కషాయాలను తక్కువ ఖర్చుతో తయారు చేసుకోవచ్చన్నారు. గ్రామ రైతులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

సూర్యనారాయణ సౌమ్యుడు

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): వై.వి.సూర్యనారాయణ ఉత్తమ నాయకత్వ లక్షణాలు కలిగిన సౌమ్యుడని, జిల్లా పరిషత్ చైర్మన్‌గా జిల్లా సర్వతోముఖాభివృద్ధికి ఎంతో కృషి చేశారని కళింగ వైశ్య కార్పొరేషన్ చైర్మన్ అంధవరపు సూరిబాబు అన్నారు. నగరంలో అరసవల్లిలో ని సూర్యనారాయణ నివాసంలో ఆయన పుట్టినరోజు వేడుకలను గురువారం ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు చేశారు. వైఎస్సార్‌సీపీ నాయకులు మూకళ్ల తాతబాబు, ఎ.లక్ష్మీనారాయణ, డి. అజితకుమార్, టి.శివప్రసాద్, ఆర్.అప్పలసూరి, గోపాలరావు, ఎర్రయ్య, ఎస్.వి.రమణ, రమణమూర్తి, నందకుమార్, అప్పన్న, రాజారావు పాల్గొన్నారు.


కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

'ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలి'

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): ఎస్సీ వర్గీకరణ ఏ, బీ, సీ, డీ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలని మహాజన సోషలిస్ట్ పార్టీ, ఎమ్మార్పీఎస్ ఇన్‌చార్జి చిన్న సుబ్బారావు కోరారు. 16 జిల్లాల పర్యటనలో భాగంగా శ్రీకాకుళం నగరంలోని ఒక ప్రైవేటు కార్యాలయంలో విలేకరుల సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ చేయాలని కోరుతూ ఈనెల 8, 9 తేదీల్లో నియోజకవర్గ కేంద్రాల్లో, 10న మండల కేంద్రాల్లో నిరసన తెలియజేస్తామన్నారు. సమావేశంలో ఎమ్మార్పీఎస్ కన్వీనర్ లోపింటి తేజేశ్వరరావు, కడితి సాదూరావు, రాణా శ్రీనివాసరావు మాదిగ, దాసరి తిరుమలరావు, నత్తల రవిమాదిగ, లోపింటి కృష్ణమాదిగ, కొర్లకోట జీవన్ పాల్గొన్నారు.

'నైపుణ్యాలు పెంపొందించుకోవాలి'

శ్రీకాకుళం న్యూకాలనీ: విద్యార్థులు నైపుణ్యాలు పెంపొందించుకోవాలని శ్రీకాకుళం ప్రభుత్వ మహిళా డిగ్రీ (అటానమస్) కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కింతల్లి సూర్యచంద్రరావు సూచించారు. కళాశాలలోని సెమినార్ హాల్ వేదికగా జేకేసీ మరియు ఎస్ఎక్స్‌టీ సహకారంతో ఉన్నతి పేరిట 31 రోజులపాటు జరిగిన సాఫ్ట్ స్కిల్స్ ట్రైనింగ్ ప్రోగ్రాం ముగింపు కార్యక్రమం గురువారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇటువంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల జీవన నైపుణ్యాలు మెరుగుపడతాయన్నారు. నెల రోజుల శిక్షణ సమయంలో రంజిత్‌కుమార్, నిస్సి గ్రేస్ తదితరులు రిసోర్స్ పర్సన్స్‌గా వ్యవహరించి శిక్షణా తరగతులను నిర్వహించారు. కార్యక్రమంలో జేకేసీ కో-ఆర్డినేటర్ శ్రీలక్ష్మి, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ పి.శంకరనారాయణ, అకడమిక్ కో-ఆర్డినేటర్ సీహెచ్ కృష్ణారావు, ఐక్యూఏసీ కో-ఆర్డినేటర్ ఎస్. పద్మావతి తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ సూర్యచంద్ర

తాగునీటి ప్లాంట్ వితరణ

రణస్థలం: మండలంలోని రణస్థలం సామాజిక ఆరోగ్య కేంద్రానికి వెయ్యి లీటర్ల సామర్థ్యం కలిగిన ఆర్వో తాగునీటి ప్లాంట్‌ను అరబిందో ఫార్మా, శ్రేయాస్ ఇండస్ట్రీస్ ప్రతినిధులు వితరణ చేశారు. సామాజిక కార్పొరేట్ బాధ్యతలో భాగంగా మూడు లక్షల విలువైన ఆర్వో ప్లాంట్‌ను ఆస్పత్రి సూపరింటెండెంట్ ఎం.వి.ప్రసాదరావుకు గురువారం అందజేశారు. అలాగే రణస్థలం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి ఐదు లక్షల విలువ చేసే కంప్యూటర్, ఆఫీస్ ఫర్నిచర్‌ను వితరణగా సబ్‌రిజిస్ట్రార్ కె.వేణుకు అందించారు. ఈ సందర్భంగా అరబిందో మేనేజ్‌మెంట్ హెడ్ నిత్యానందరెడ్డికి, శరత్ చంద్రరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అరబిందో, శ్రేయస్ పరిశ్రమల ప్రతినిధులు కమలాకర్ రెడ్డి, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.


రణస్థలం సీహెచ్‌సీలో ఆర్వో ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న అరబిందో, శ్రేయాస్ ప్రతినిధులు

ఇంటర్ విద్యాధికారి కోటకు అభినందనలు

శ్రీకాకులం న్యూకాలనీ: గురుపూజోత్సవం సందర్భంగా రాష్ట్ర ఉత్తమ ప్రిన్సిపాల్(జీజేసీ టెక్కలి)గా ప్రభుత్వం నుంచి అవార్డు అందుకున్న ఇంటర్మీడియట్ జిల్లా వృత్తివిద్యాధికారి కోట ప్రకాశరావుకు సర్వత్రా అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికే పలువురు ప్రిన్సిపాల్స్ ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలపగా, గురువారం 2009-12 కాంట్రాక్ట్ జూనియర్ లెక్చరర్స్ జేఏసీ ప్రతినిధులు డీవీఈవోను ఆయన కార్యాలయంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పుష్పగుచ్ఛాన్ని అందించి సత్కరించారు. కార్యక్రమంలో జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె.విజయ్‌కుమార్, సురేష్, జిల్లా అధ్యక్షుడు తిరుపతిరావు, కోశాధికారి వీరంనాయుడు, పైడి హేమలత, మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.